
# అగర్వాల్ భయ్యా

వేమల చిన్నవేంకటచయములు

పిల్లలు పెద్దవాళ్ళై, కాలేజీ చదువులకి స్వతంత్రంగా వాళ్ళ మానాన, వాళ్ళు వేరే వుంటున్నారు. సూజన్ కాన్సర్‌తో ఓ మూడేళ్ల పోరాడి, ఓడిపోయింది. నా అనే వారు ఇంట్లో లేరు. ఏకాకి జీవనం సాగుతోంది.

ఇండియాలో కూడా నా అని చెప్పుకోదగ్గవాడు ఒక్కడే, నా మిత్రుడు అగర్వాల్ భయ్యా. వాడిని చూడడానికే ఆరు నెలల క్రితమే అంతా పక్కాగా ప్లాను వేశాను బయలుదేరి వారమయింది.

చుట్టపుచూపుగా మా పినతండ్రిగారి వాళ్ళనీ, మా అత్తయ్య పిల్లలనీ చూసేయడం అయి పోయింది. ఇక




వచ్చిన ముఖ్యమైన పనే వుంది. భయ్యాతో ఓ మూడు రోజులు ఆనందంగా ఆత్మీయతతో కబుర్లు కొట్టి, తిరిగి జర్మనీ నా ఏకాకి జీవనానికి వాపస్!

కోల్‌కతాలో ఉండేది లేదు గాని, ఆనర్సులో క్లాస్‌మేట్ అయిన శేషగిరిని కలుసుకుని ఆ రాత్రే డెహరాడూన్ ఎక్స్‌ప్రెస్ పట్టుకుని ధన్‌బాద్ వరకూ రైలులో వెళ్లాక అక్కడ నుంచి టాక్సీ వేసుకుని సింద్రీ, భయ్యా ఇంటికే పరుగు.

ఇది వరకు వెళ్ళిన మూడు నాలుగుసార్లూ, అక్కడ ఫెర్టిలైజర్ కంపెనీ వాళ్ళ గెస్ట్ హౌస్‌లో బస చేశాను. ఈసారి "అదేం కుదరదు. మా యింట్లోనే ఉందువుగాని, నాకు పెద్ద బంగళా ఇచ్చారు. మాకేమీ ఇబ్బంది లేదు" అని రాశాడు.

వాల్తేరు నుంచి మెయిల్ కదిలింది. మధ్యాహ్నం లంచ్ అన్నది అలవాటు పోయిందేమో, ఘా వాళ్ళ బలవంతాన చేసిన సుష్టు భోజనంతో భుక్తాయాసమయి జోగు వచ్చింది. మధ్యాహ్నం పడక అలవాటు లేదు కనుక, అది నిద్రా కాదు, మెలకువా కాని స్మృతిపూర్వక జోగు.

* * *

భయ్యాని మొదట కలిసినపుడు వాడికీ, నాకూ పద్దెనిమిదేళ్ళు. బెంగుళూరు టాటా ఇన్‌స్టిట్యూట్‌లో సహాధ్యాయులుగా ఉన్న మూడేళ్ళలో రెండేళ్ళు రూమ్ మేట్స్‌గా, 'బూజమ్' ఫ్రెండ్స్‌గా చాలా సన్నిహితంగా మెసిలాము.

నేను ఆ రోజుల్లో మంచి విలువగల ఇంజనీరింగ్ చదువు కాకుండా ఇంటరు తరువాత ఆనర్సు చేసి ఈ రాస్తా తొక్కడానికి కారణం ఆ నాటి పరిస్థితి అలా వుండింది.

శతాబ్దాలుగా తొక్కబడి వెనుకబడ్డ వారికి సహాయం చేయాలన్నది అన్ని వర్గాలవారూ నిస్సందేహంగా ఆమోదించే విషయమే. ఐతే ఎంత, ఎన్నాళ్ళు ఆ సహాయం సాగించాలి? ఇంత

ఎంతో చేసిన దానికి ఫలితం అంతగా లేదంటే మన పద్ధతి ఎలా మార్చుకోవాలి అన్నది నలుగురిని అడిగితే నలభై పరస్పర విరుద్ధమైన జవాబులు వస్తాయి. సమాజంలో చిచ్చులు లేకుండా సాఫీగా సర్దుకుని పోయే మార్గం యింత వరకూ తేలనే లేదనాలి.

ఆ రోజులలో వెనుకబడిన వారికి యిన్ని అనకుండా, అది వరకు చదువులకి మిగతావారు ఎవరూ పనికి రారని, అవి వారి సొత్తే అనీ వ్యవహరించిన బ్రాహ్మణులకి యిన్ని మాత్రమే ఇంజనీరింగ్ కాలేజీ సీట్లని పెట్టారు. అందుకని నాకు ఇంటరు అయ్యాక ఇంజనీరింగులో సీటు రాలేదు. యూనివర్శిటీ ఆనర్సులలో ఆ నిర్బందం లేదు కనుక కెమిస్ట్రీ ఆనర్సులో సీటు వచ్చింది. అది చదివాక కాలేజీ డిమాన్‌స్ట్రేటరు ఉద్యోగమంటూ వస్తే అపురూపమే. ఉన్న కొద్ది ఫ్యాక్టరీలలో కూడా అలాంటిదే గతి. అందుకని ఎవరో బెంగుళూరు టాటా ఇన్‌స్టిట్యూట్‌లో బయోకెమిస్ట్రీకి నా ఆనర్సు పనికి వస్తుందని ప్రాంతానికిన్ని కోటాలున్నాయని అన్నారు. పైగా స్కాలర్షిప్పు కూడా ఉందంటే, ఇహనేం అని దరఖాస్తు పడేశాను. రా! బాబూ అని ఆహ్వానించారు.

మద్రాసు ప్రాంతం నుంచి నేను, నా లాగే యునైటెడ్ ప్రోవిన్సెస్ నుంచి అగర్వాలూ అక్కడికి వెళ్లడం అలా ఆ భగవంతుడు సంకల్పించాడు.

వెళ్లగానే కాలేజీ చదువు కన్నా హాస్టలు, జిమ్‌ఖానా ఆకర్షించాయి. నాలుగు టెన్నిస్ కోర్టులు పెట్టి, అందులో కొత్తగా ఆట మొదలెట్టిన వారికి కోచింగ్‌తో సహా ఓ కోర్టు అన్నారు. అందులో నాతో పాటు అగర్వాలు కూడా జాయినయ్యాడు.

మా అందరికీ వచ్చి ఏడ్చిందని కాదు కాని వాడు ఆడుతున్నప్పుడు చూస్తే అందరికీ నవ్వు వచ్చేది. పాపం జీవితంలో అది వరకు ఎలాంటి బంతి ఆటలూ ఆడి యెరుగడు. బంతి ఒక పక్కకి వెళ్తోంటే వాడి రేకెట్ మరో చోటకి పెట్టేవాడు. దానికి తోడు కొంచెం స్థూలకాయుడు కూడా. హే టబ్బీ అని కొంచెం నాజూకు గాను, శేడా ఆంఖేం అంటే మెల్లకన్నోడా అని మోటుగానూ వాడు టెన్నిస్‌కోర్టులో ఉన్నంతసేపూ ఉడికించేవారు. అందుకని కొద్ది రోజుల తరువాత వాడు ఆటకి రావడం మానేస్తే, నే వెళ్ళి "వాళ్ళనలా అరుచుకోమను. మనమిద్దరం గోడమీద ప్రాక్టీసు చేసి వాళ్ళ గోల ఖాతరు చెయ్యకుండా రోజూ ఆడుదాం. చూసుకో! వాళ్లే శభాష్ అని నీ ఆట మెచ్చుకుని నీకు బ్రహ్మరథం పడతారు. కొద్ది రోజుల్లోనే." అని ధైర్యం చెప్పి టెన్నిస్ ఆటకి తెసుకెళ్ళాను.

నేనన్నట్లే. ఓ ఏడాదిలో మాకున్న నాలుగు కోర్టులలో అలా అలా పైకి వెళ్ళి, మంచి ఆటగాళ్లకని ఉన్న మొదటి కోర్టులో ఆడడం మొదలుపెట్టాడు. వాడిని టబ్బీ అని ముద్దుగా పిలిచేవాడే గాని మెల్లకన్నోడా అన్న మాట ఎవరూ మరెన్నడూ అనలేదు.

అలా మొదలయిన మా నేస్తంలో సహాయం అంతా నా తరుపునుంచే కాదు.

మాకు సేన్ అని ఓ ప్రొఫెసర్ ఉండేవాడు. అతనికీ, మా హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ చలపతిగారికీ పడేది కాదు. ఆ హెడ్ మీద కసి అంతా, సేన్ తన తెలుగు స్టూడెంట్స్ మీద చూపించుకునేవాడు. అందులో ముఖ్యంగా నన్ను రంపాన పెట్టి రాసేసేవాడు. అది భరించలేక నే ఫిరియాదు చేశాను.

"ఔను చాలా అన్యాయం చేస్తున్నాడు నీకు" అని అందరూ అన్నవారే కాని తీరా ఎంక్వైరీ లాంటిది పెడతారనగానే "బాబోయ్ మా గ్రేడులు సున్నా చుట్టేస్తాడు ఆ సేన్" అని చల్లగా జారుకోబోతుంటో వాళ్లందరినీ "అదేం పని. న్యాయం జరిపించాలి మన వెంకట్‌భాయికి" అని వాళ్లందరినీ ఒప్పించి సేన్ కోరలు తీయించి నన్ను రక్షించాడు.

మన ఆనర్సు కోర్సులో కనీసం రికమెండెడ్ బియ్యే అని ఇచ్చి పూర్ణానుస్వారం కాకుండా అర్ధానుస్వారం చుట్టి పంపించేవారు. అలా కాకుండా ఏ డిగ్రీ లేకుండా బెంగుళూరు నుంచి వచ్చేసే గతి నాకు పట్టేది. భయ్యా చక్రం వేసి అడ్డు తగిలకపోతే.

బెంగుళూరు చదువయ్యాక అగర్‌వాల్ భయ్యా సింద్రీ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీలో చేరాడు. మా వాళ్ళ బలవంతాన నేను మన ఆంధ్ర ప్రాంతంలోనే ఏదో ఒకటి చూసుకోవలసి వచ్చింది. ఒక ఏడాది ఏటొకొప్పాక సుగర్ ఫ్యాక్టరీలో చిన్న కెమిస్ట్‌గా చేశాక, అంత చదువూ చదివి యిదేం ఉద్యోగమని అది మానేసి, జర్మనీలో స్కాలర్షిప్‌తో పై చదువుకి అవకాశం వస్తే ఎగిరి గంతులేసి దేశం వదిలిపెట్టాను. ఆ తర్వాత జర్మన్ మహిళని పెండ్లి చేసుకుని జర్మనీలోనే స్థిరపడిపోవడం, అలా మన దేశానికి చాలా దూరమైపోవడం జరిగిపోయాయి.


నాన్న, అమ్మ బ్రతికి వున్నన్నాళ్లూ రెండు

**(66వ పేజీ చూడండి)**

## కళ్ళు తెరిచిన మహేష్

ఇప్పటివరకూ ఏడాదికి ఒక చిత్రమే చేస్తూ వస్తున్న మహేష్ బాబు ఆలస్యంగా కళ్ళు తెరిచి సంవత్సరానికి మూడు చిత్రాల్లో చెయ్యనున్నట్లు (ఆగస్టు 9)తన పుట్టిన రోజు సందర్భంగా నిర్ణయించుకున్నాడు. ఒకసారి ఒక చిత్రంలోనే నటించాలన్న తన పాలసీకి గుడ్‌బై చెప్పాడు. తన పాలసీయే వరుస పరాజయాలకి కారణం అని, ఇకపై అలా జరగదని తన తప్పులను స్వయంగా ఒప్పుకున్నాడు.





## అలాంటి భయాలు లేవు

అమీషా పటేల్ ఎప్పుడు చూసినా వివాదాల్లో ఇరుక్కుని ఉంటోంది. కారణం ఏమిటి అని అడిగితే 'నన్ను ఎవరో కావాలనే అలా ఇరికించడానికి ప్రయత్నిస్తున్నారు. నేను బాలీవుడ్‌లో హీరోయిన్‌గా నిలబడటం వారికి ఇష్టం లేదు. అయినా నేను అలాంటి వాటికి భయపడను అంటోంది. నాకు నా మీద నమ్మకం ఉంది. ఎవరో ఏదో చేస్తారని భయపడాల్సిన అవసరం లేదు' అని చెబుతోంది. *(అమీషా చెప్పేది కరీనా, కరిష్మాల గురించా?)*

మూడేళ్ళకోసారి మన దేశం వస్తూ, అలా వచ్చినప్పుడు సింద్రీ వెళ్ళి భయ్యాతో ఓరెండు మూడురోజులు గడిపి మా స్నేహం పెంపొందించుకుంటూనే వచ్చాను.

దేశం వచ్చి అప్పుడే పదిహేనేళ్ళ పైనే ఐపోయింది. నేను నా సంసార సాగరంలో ఈదుకుంటూ. పైసా వెనక్కి వేయలేకపోవడమే దానికి కారణం.

అమ్మకి విధిగా రాసేవాడిని నెలకో ఉత్తరం. అమ్మ పోయాక ఆ మాత్రం కూడా కాగితం కలం పెట్టి నా అన్న వాళ్లకి రాసే అవకాశం పోయింది. మరీ అర్జంటంటే ఫోను , లేదంటే ఏడాదికోసారి నూతన సంవత్సర కార్డుతో 'నువ్వు గుర్తున్నావు సుమీ' అని చెప్పుకోవడానికి ఓ కొక్కిరి గీత సంతకంతో సరిపుచ్చుకురావడం సాగింది.

ఎవరికి వేసినా, మానినా విధిగా భయ్యాకి నూతన సంవత్సర కార్డు వేసేవాడిని. భయ్యా కూడా కార్డు పంపిస్తూ, నా అంత అధ్వాన్నంగా కాకుండా, కుటుంబ యోగక్షేమాలు అందులో కొంచెం రాసి, తన స్నేహం తెలియపరిచేవాడు.

నాకు ముగ్గురు పిల్లలయితే, భయ్యాకి ఇద్దరు. మొదట అమ్మాయి, తరువాత అబ్బాయి. మా మొదటి అబ్బాయి డేవిడ్‌రామ్‌నీ ఆవిడనీ తీసుకుని ఇండియా వచ్చినప్పుడు వాళ్లని సింద్రీ తీసుకెళ్ళాను. అప్పటికి మా డేవిడ్‌రామ్‌కి నాలుగేళ్లు. భయ్యా అమ్మాయి. బేబీ నీనాకి రెండేళ్ళు. కొడుకు ప్రతాప్‌కి ఆరు నెలలు. అది డిసెంబరు కాబట్టి సింద్రీ వాతావరణం చల్లగా ఉండి. ఓ రోజుకని వెళ్లిన మేం మూడు రోజులు ఉండిపోయాం. గెస్ట్‌హౌస్, ఉదయం ఏడింటికి వదిలేస్తే రాత్రి యే పదకొండుకో మళ్లీ పడకకి చేరుకునేవాళ్లం రోజల్లా. భయ్యా భాభీ సుమితాలతో వారింట్లోనే. మా ఆవిడ సూజన్‌కి భాభీ సుమితాకీ ఎనలేని అన్యోన్యత కుదిరింది.

## అగర్వాల్ భయ్యా

(53వ పేజీ తరువాయి)

మనదేశంలో మన సరదాకని మన చిన్న పిల్లాలకి జోడీ పెట్టడం మామూలే కదా! మా రామ్‌కీ, నీనాకీ మేం ఎంతో హుషారుగా జోడీ పెట్టి, చేతుల్లో చేతులు వేసుకున్నాం. సూజన్‌కి అలా పెళ్లి మాట్లాడటం యిష్టం లేదు. ఐనా భాబీ సుమితా అంటే గౌరవం కనుక నవ్వుతే, తనూ చేయి కలిపింది.

ఆ తరువాత నేను మాత్రం మరొక్కసారి సింద్రీ వెళ్లాను. భయ్యాకి చాలా చిన్న యిల్లు కనుక అప్పుడు కూడా గెస్ట్‌హౌస్‌లోనే బస చేశాను. బేబీ, నీనా, అల్లారుముద్దుగా ఒకటో క్లాసులో చదువుతోంది. నర్సరీ రైములు దంచేస్తూ.

"నీకేవేనా మీ జర్మన్‌వి వస్తే చెప్తావా అంకుల్ వెంకట్" అని తొడెక్కింది.

"నాకు రావమ్మా. అవన్నీ సూజన్ ఆంటీకే వచ్చు."

"పోనీ పొడుపు కథలో?"

"నాకవేవీ రావమ్మా. నువ్వు చెప్పు."

వాళ్ల హిందీలో పాటలా పాడి "చెప్కో యేంటదో" అని అడిగింది.

"నాకు తెలీదమ్మా. అంత హిందీ రాదు నాకు."

పకపకా నవ్వుతూ బేబీ నీనా.

"ఐతే నీకేం వచ్చి ఏడ్చింది" అని చిలిపిగా చూస్తూ. "బస్ యింతే" అని చప్పట్లు కొడుతూ తను చెప్పిన పొడుపు కథకి జవాబు చెప్పింది. ఒకటి తరువాత ఒకటి అలా నర్సరీ రైమ్సో, పొడుపు కథలో, తన స్నేహితుల గురించో చెబుతూ కాకరకాయ అనిపించుకుంది. ఆ రెండు రోజులూ అతి కష్టం మీద బేబీని పడుకోబెట్టాకనే మా కబుర్లకి అవకాశం చిక్కింది.

బేబీకి ఎమ్మే అయిపోయిందికదూ? ప్రతాప్ ఇంజనీరింగులో ఉన్నట్లు జ్ఞాపకం. బేబీ నన్ను గుర్తు పట్టి చనువుగా మాట్లాడుతుందా? ప్రతాప్‌కి నాతో చనువెక్కడ? భయ్యా లాగ బొజ్జా. వాడూ ఉండడు గదా! ఉంటే ఏం తక్కువైపోయింది? నాన్నని పోలిన సహృదయుడైతే చాలు. బేబీ భాబీ అంత అందంగా ఉంటుందా? ఎందుకుండదూ?

* * *

పలాసాలో చాయ్ తెచ్చి నా జోగునుంచి లేపాడు. ఆ హడావిడీ అయాక నా కంపార్ట్‌మెంటులో నలుగురు పేకాటప్రియులు రమ్మీ మొదలుపెట్టారు. వాళ్లని చూసి నాకూ వాళ్లతో చేయి కలపాలని కుతూహలమయింది గాని సుమారు ముప్పై ఏళ్లు ఆ దేశంలో వున్నందున అలా ముక్కూ మొహం ఎరుగని వాళ్లతో ఆడడానికి చొరవ చేయలేకపోయాను. వారు అడగనూ లేదు. నే ఆడుతానని ముందుకు వెళ్లనూ లేదు.


శేషగిరి జాదవ్‌పూర్‌లో ప్రొఫెసరు. బాలీగంజ్‌లో ఓ మూడు గదుల చిన్న ఫ్లాటులో ఉంటున్నాడు. పిల్లలు లేరు. చాలా మట్టుకు రామకృష్ణ మఠం వాళ్లతోనే ఆ దంపతుల కాలక్షేపం. ఆప్యాయంగా ఆదరించారు గాని ఎంత వేగిరం రైలెక్కి భయ్యాని కలుసుకుంటానా అనే ఆతురతతోనే సాయంత్రం వారింట భోజనం చేసి రైలు స్టేషనుకి పరుగెత్తాను.

ఏసీ కూపేలోపే నేనొక్కడినే. రైలు కదులుతుండగా వచ్చింది ఆవిడ. నల్లటి బురఖాలో. అందుకని ఆవిడ ఎంత వయస్కురాలన్నది చెప్పలేం. ఒక చిన్న హ్యాండ్‌బాగ్‌తో షికారుకి వెళ్తున్నట్లు ఉంది గాని ప్రయాణీకురాలుగా లేనే లేదు. బహుశా తను కూడా ధన్‌బాద్ వరకే వెళ్తోందేమో. ఆవిడ వచ్చే ముందే కండక్టరు వచ్చి నా టిక్కెట్టు చూసి వెళ్లిపోయాడు. ఖాళీగా వుందని అతగాడే ఆమెని నా కంపార్ట్‌మెంటుకి పంపాడేమో!

రైలు కదిలింది. లిలువా సబర్బన్ స్టేషను దాటి, రైలు గమనంలో చురుకు వచ్చింది. అంతవరకూ బెర్తుకి చివరన కూర్చుని భయంభయంగా కిటికీలోంచి చూస్తున్నట్టున్న ఆమె. తన బురఖా ముఖం మీంచి తీసి నాకేసి చూసి నవ్వుతూ..."సాబ్ నే ధన్బాద్‌లో దిగిపోతాను. మీకేమీ అభ్యంతరం లేకపోతే యిలా దీపం ఉంచి..."అని నన్ను సూటిగా ముఖంలోకి చూసింది.

"అబ్బెబ్బే, ఎంతమాత్రం అభ్యంతరం లేదు. నేనూ ధన్బాద్ వరకే. మీరు వచ్చి కాస్త కంపెనీ ఊసుపోతుంది" అని నాకు వచ్చీ రాని హిందీలో జవాబిచ్చాను.

ఆవిడకి నే చెప్పనవసరం లేకుండానే నా



హిందీ పాండిత్యం తేటతెల్లమయి ఉండాలి. చక్కగా నవ్వింది. ఎంత చక్కటి పలువరుస. ఆమె వయసు ఇరవై దరిదాపుల్లోనే ఉండి ఉంటుంది.

మనలోఐతే మెడలో మంగళసూత్రాలో, గాజులో చెప్తాయి, పెళ్ళయినదో లేదో అని. ఆ మతస్తులలో తేడా ఎలా పట్టుకోగలమో నాకు తెలియదు. ఓ ఐదు నిముషాలు ఇద్దరమూ మౌనంగానే ఉండిపోయాం. నేనామెకు తండ్రి వయసు వాడిని కదా అని నేనే చొరవ చేసి.

"ఏమీ అనుకోకపోతే నీతో కాస్త కబుర్లు చెప్పాలని ఉంది. నీకు తండ్రివంటివాడిననే ఇలా ధైర్యం చేస్తున్నా. పోతే హిందీలో అంటే నా వశం కాదు. మీరు మాట్లాడేది నూటికి నూరుపాళ్ళు ఉర్దూ అయినా, షాయరీలు దంచుతే తప్ప అర్థమైపోతుంది. నే ఇంగ్లీషులోనూ, మీరు కావాలంటే హిందీలోనూ మాట్లాడుకుందాం. మీకు ఇంగ్లీషు వస్తే ఈ ముసలాయన మీద కనికరముంచి ఇంగ్లీషులో ఎంత వరకు వస్తే అంత వరకే నే తప్పుపడతానన్న శంక ఏమాత్రం వద్దు. మాట్లాడితే సంతోషం ఏమంటారు?"

"ఎంత మాట! ఇంగ్లీషులోనే సరదాగా వున్న మూడుగంటలూ గడిపేద్దాం" అని స్వచ్ఛమైన ఉచ్ఛారణతో కాన్వెంట్‌లో చదువుకున్న పిల్లలా. నా ఇంగ్లీషుకే ఆక్షేపణ పట్టగలిగే అంతటి ప్రజ్ఞాపాటవంతో మాట కలిపింది.

"ఐతే నే ఆరంభించనా? నా ఇంగ్లీషు చూసి మీరు తప్పులు పట్టకండేం?" అని ఆరంభించాను. ఆమె కిలకిలా నవ్వుతూ.


"మంచిది అలాగే కానీండి. ఒక మనవి. మీలాంటి పెద్దలు నన్ను మీరు అనడం భావ్యం కాదు. అలా చేస్తే నాకు ఆయుక్షీణం కాదా?" అని విరగబడి నవ్వింది. అంత నవ్వడానికి ఏముంది అని అనిపించింది గాని ఆ చిన్నారి మోములోని సంతోషం చూసి నాకూ ఆ నవ్వులో పాల్గొనాలనే అనిపించి మెల్లగా నవ్వాను.

"మీలో కూడా అలాంటి నమ్మకాలున్నాయన్నమాట. సరే. నా పేరు వెంకటరమణ. వెంకట్ అని అందరిలాగే నీవూ పిలవవచ్చు. మాది ఆంధ్రప్రాంతం. పొట్టపోషణకి జర్మనీకి వలసపోయాను. నాకు ముగ్గురు అబ్బాయిలు. ముగ్గురూ కాలేజీలో చదువుకుంటున్నారు. నా భార్య సూజన్ చనిపోయి మూడేళ్ళవవస్తోంది. ఇండియాలో ఇప్పుడు నా అన్న బంధువులు లేరు. ఒక్క ఆప్త మిత్రుడు వున్నాడు. సురేష్ అగర్వాల్ అని సింద్రీలో పని చేస్తున్నాడు. అసలు వాడిని కలుసుకోవడానికే ఎంతో కుతూహలంగా వెళ్తున్నాయిప్పుడు. మేమిద్దరం బెంగుళూరులో పోస్ట్‌గ్రాడ్యుయేట్ చదువు వెలిగించాం. మరి నీ మాట?"

"ముంతాజ్ నా పేరు. బాబా..."అని చెప్పి కనులొత్తుకుంటూ మాట్లాడలేకపోయింది. పాపం పోయాడేమో!


"విచారించకమ్మా. ఆయన స్మృతి నీకు బాధ కలిగిస్తుంటే అలాంటి విషాదమైనవి వదిలేసి కులాసా కబుర్లే ఆడుకుందాం. ఏం చదువుకున్నావ్?" అని సహాయకపూర్వంగా కొత్త మాట కదిపాను.

"ఎమ్మే ఎకనామిక్స్ చదివాను. పెళ్లయిపోయింది. పరీక్ష రాయకుండానే" అని నన్నేం చేయమంటారు. నేనబలని కదా అన్నట్లు. సన్నగా నవ్వినట్లు ముఖం విరిచిచెప్పింది.



## పవన్‌కు షాక్

హాలీవుడ్ సెక్సీ నటి జెన్నీఫర్ లోపేజ్, పవన్ దర్శకత్వం వహిస్తూ, నటిస్తున్న చిత్రం 'జానీ'లో నటించనుందని వార్తలు వచ్చాయి. కానీ ఆమె అందాలను తెలుగు తెరపై చూడాలన్న తెలుగు కుర్రకారు ఆశలు నీరుగారిపోయినట్లే. ఎందుకంటే జెన్నీఫర్ లోపేజ్‌కు తెలుగులో నటించడానికి ఏ రకమైన అభ్యంతరం లేదు. కానీ ఆమె డిమాండ్ చేసిన పారితోషికం విని నిర్మాతకు కళ్ళు తిరిగాయట. ఈ విధంగా పవన్‌కు జెన్నిఫర్ లోపేజ్ షాక్ ఇచ్చిందట.



"అర్థమయింది తల్లీ, తండ్రి పోయాడని అమ్మ బలవంతం చేసి త్వరగా పెళ్ళి చేసేసింది ఔనా? జవాబు కోసం చూడకుండానే నే మళ్ళీ. "పెద్దల తొందర పెద్దలదమ్మా. ఇంకా మన సమాజాలలో అమ్మాయిలకి స్వేచ్ఛ లేదమ్మా" అని నే అన్న దానికి బలహీనంగా నవ్విందా అన్నట్లు మూతి పెట్టింది. ప్రపంచ ప్రఖ్యాత మోనాలీసా నవ్వు వర్ణించడానికి ఒక గ్రంథం రాయవచ్చునని అంటే, ఆ పిల్ల నవ్వులోని నానార్థాలు వర్ణించాలంటే ఒక వంద గ్రంథాలు రాయవచ్చునేమో!

"నా మాటకేం గాని ఆ దేశంలో మీ అనుభవాలు వినాలని వుంది. మీ ఆవిడకి మీకూ సంస్కృతుల తేడా ఉన్నా, సఖ్యంగానే ఉండేదా? మీ పని ఎలా వుంది? పేరు తెచ్చుకుని మన దేశవాసుల సత్తా చూపించగల్గుతున్నారా? మీ పిల్లలు బాగా చదువుకుంటున్నారా?" అని మొదలుపెట్టి ప్రశ్నల వర్షం కురిపించింది. చివరికి "ఇన్ని ప్రశ్నలు వేశానని యేమనుకోకండేం" అని తన చక్కని నవ్వుతో నన్ను ముగ్ధుడిని చేసింది. ఆ తరువాత శ్రద్ధగా ఈ చెవులు మీకే అన్నట్లు కూర్చుంది.

"సుజన్లాంటి భార్య దొరకడం నా అదృష్టమే అనాలి. నే పట్టుపడితే మారు మాట్లాడకుండా నాతో మన దేశం వచ్చేసేదే. అక్కడి స్వేచ్ఛా వాతావరణానికి అలవాటు పడిపోయి నేనే తిరిగి రాలేకపోయాను. రత్నాల లాంటి పిల్లలు పుట్టారు. బాగా చదువుకుని స్కాలర్‌షిప్పులతో వారి చదువులు వాళ్లే చూసుకుంటున్నారు. నేను నా పని, ఇల్లూ తప్ప మరేమీ ఎరుగను. ఆ దేశంలో ఉంటే ఒక్కటే కష్టమమ్మా. నా అగర్వాల్ భయ్యాలాంటి నేస్తాలకి దూరమైపోవడమే.

ఇక నా పని గురించి అంటావా..."అని మొదలు పెట్టి ఓ గంట సేపు నా సోది చెప్పుకుపోయాను. అప్పుడు గుర్తుకు వచ్చింది. ఆవిడకి మాట్లాడేందుకే ఛాన్స్ ఇవ్వటం లేదని . నా సోది ఆపి "అది సరేగాని నువ్వు నీ సంగతి చెప్తే విని సంతోషిద్దామన్న కుతూహలంగా ఉందమ్మా. కష్టమనుకోకపోతే..."అని నేను నా కథ కట్టేశాను.

"అదేం లేదు అంకుల్" అని కొంచెం సేపాగి, "నేనలా మిమ్మల్ని సంబోధించవచ్చా?" అని నవ్వుతూ అడిగింది.

"తప్పకుండానమ్మా. అది నా అదృష్టమనే అనుకుంటాను. మా భయ్యా అమ్మాయి బేబీ నన్నలా పిలిచి నా మనసు లాగేసేది. నువ్వూ అంతే అనుకో అమ్మా. ఊ మరి సంకోచించకు."

"నా పుట్టింటి వారిదీ సంద్రీనే. పెళ్లయే వరకూ అక్కడే పెరిగాను. చదువంతా అక్కడే అంకుల్."


"చూస్తే నువ్వూ మా బేబీ, ఒకే వయసు పిల్లలనుకుంటాను. నీకు తెలిసే ఉంటుందేమో మా బేబీ అదే నీనా అగర్వాల్ని"


బేబీ పేరు వినగానే పొంగిపోతూ..."నీనానా? తెలియకపోవడమేం? మేమిద్దరం క్లాస్‌మేట్లం. నీనా! నీనా! మై డియర్ నీనా! ఎంత విచిత్రమైనదీ ప్రపంచం!"

"నేను బేబీని చూసి పదహారేళ్లవవస్తోంది. చాలా చలాకీగా ఉండేది. నీ అంత అందంగానే ఉండి ఉండాలి ఔనా?" ముంతాజ్ కిలకిలా సన్నని జలపాతంలా నవ్వింది. ఎంత అందగత్తో! అంత అందంగా ఉండబట్టే ఆమె తల్లిదండ్రులు ఆమెకి ఆ పేరు పెట్టారేమో!

"మీరెంతో అభిమానంతో నన్నలా అన్నారే గాని నేనేపాటి? మా అందరిలోకీ అందంలోనూ, తెలివితేటల్లోనూ నీనాకి నీనాయే సాటి. అందుకే అబ్బాయిలందరూ ఆమె వెంట పడేవారు."

మా బేబీ గురించి అలా చెప్తోంటే నా మనసు ఉప్పొంగిపోయింది. అది ఆవిడ గమనించినట్లుంది. నా మనసు బేబీ స్మృతి నుంచి మన లోకంలోకి వచ్చేవరకూ ఆగి ఆవిడ చట్టున "ఐతే మీ అభిమాన నీనాకి ఏం తీసుకొస్తున్నారేంటి?" అని చిలిపిగా అడిగింది. ఒక్క క్షణం విస్తుపోయాను. మళ్లీ పిల్లలందరికీ ఆ కుతూహలం సహజమే అని నచ్చచెప్పుకుని "చిన్నప్పుడే జర్మనీ నుంచి బొమ్మలు, కోల్‌కతాలో కొన్న చాక్లెట్లు తీసుకెళ్ళేవాడిని. పెద్దదయింది కదా! చీర బాగుంటుంది అనుకున్నా. నాకు వాటి సొగసులు, విలువలూ, తెలియనే తెలియవు. మా ఆవిడ ఉంటే నాకు ఏ బాధా లేకుండా అంత షాపింగూ తనే చేసిపెట్టేది. మా ఎస్సెన్‌లో నాకు తెలిసిన భారతదేశం నుంచి వచ్చిన మరొక కుటుంబం వుంది. ఆ భద్రమహిళ ఏరింది. దాని బాగోగులు..."నాకో బ్రైట్ ఐడియా వచ్చింది.





## యాటిట్యూడ్

జగపతి బాబు అవకాశాలు తగ్గడానికి అతని వైఖరే కారణమని ఒక నిర్మాత వ్యాఖ్యానించాడు. ఆ విషయం గురించి జగపతి వద్ద ప్రస్తావిస్తే నాకు అవకాశాలు తగ్గినమాట వాస్తవమే కానీ, దానికి నా యాటీట్యూడ్ కారణం కాదు. అదే యాటిట్యూడ్ వల్లే గాయం, శుభలగ్నం హిట్ అయ్యాయి కదా. కథలు సెలక్ట్ చేసుకోవడంలో. మీరు టైం తీసుకుంటారుట కదా అని అడిగితే నా వద్దకు వచ్చే వారు సరైన కథలతో రావడం లేదు. పాత కథలనే తిప్పి చెబుతుంటే 'బాగుంది ఒకే చేద్దాం' అని ఎలా అంటాను అంటున్నాడు.

ఉండు అని బెర్తు కింద నుంచి ఒక పెట్టె లాగి అందులోంచి భాభీకి, నీనాకి తెచ్చిన చీరలు తీశాను. పెట్టె మూసేసి, "వీటిలో యేది భీబీకి, ఏది మీనాకి అన్నది మరచిపోయాను. రక్షించి నువ్వు గుర్తు చేశావు. ఏది ఎవరికై ఉంటుందంటావు? ఈసారి ఓ కాగితం మీద రాసి ఒక్కో సంచీల్లో పడేస్తాను"అని ఆ రెండు పాకెట్లూ ముంతాజ్‌కి అందిచ్చాను. అప్పుడు చూశాను. ఆవిడ చేతికి గ్లౌస్ వేసుకుందని. బురఖాతో పాటు ఇది కూడా వాళ్ల ఆచారమేమిటిచెప్మా!

"రెంటికి రెండూ చాలా బాగున్నాయి అంకుల్. ఆంటీ కూడా నీనాలా చాలా ఫెయిర్‌గా వుంటారా?"

"సుమిత్రాజీ చాలా ఫెయిర్‌గా ఉంటారు. బేబీ సంగతి నువ్వే చెప్పాలి."

"పెద్దావిడ కనుక ఈ పెద్ద పువ్వుల పాలపిట్టరంగు ఆంటీకి, నీనాకి యీ చిన్న పువ్వుల మెజంటా. నన్నడిగితే బాగుంటుందనుకుంటాను" అని ఆ రెండూ ముందుకి చాచితే తీసుకున్నాను.

"థాంక్స్. భాబీకి నేనేం తెచ్చినా నచ్చుతుంది. గ్యారంటీగా నీనాకే నీ సెలక్షన్ బేబీకి..."

"గ్యారెంటీగా అంకుల్. మీరు చెప్పగా నాకర్థమయింది. ఆ కుటుంబం వారంటే మీకెంత ప్రేమో! అలాగే వాళ్లకీ అనడానికి సందేహమెందుకు? ప్రేమతో తెచ్చింది నీనాకి ఎందుకు నచ్చదు?"

"ఐ హోప్ సో. డియర్. ఐ హోప్ సో" అని కళ్లంట నీళ్లతో ఆ పేకెట్లు పెట్టెలో పెట్టి అది మళ్లా బెర్తు కిందకి తోసేయబోతోంటే. "అదుగో ధన్‌బాద్ వచ్చేస్తోంది అంకుల్ పెట్టె లోపల పెట్టే పని లేదు. ఔటర్ సిగ్నల్ దాటేస్తున్నాం" అన్నదావిడ.

"చూశావా తల్లీ! భగవంతుడి దయ వలన నువ్వు రావడం తటస్థించి మన ప్రయాణం ఎంత హాయిగా గడిచిపోయిందో! నాలుగు గంటలు నాలుగు నిముషాల్లా దొర్లిపోయాయి. సుఖంగా ఉండు తల్లీ! మళ్లీ ఎక్కడ? ఎలా అన్నది ఆ పరమాత్ముడికే తెలుసు" అని పేలవంగా వీడ్కోలు మాటలు అన్నా. పాశ్చాత్య సంస్కృతిలో కౌగిలించి ముద్దులిడటముంది కానీ మనలో లేదు కదా!

"బై అంకుల్!" అని ముంతాజ్ మెల్లగా లేచి వెళ్లిపోయింది. నేను నా పెట్టెబేడా తలపుల్లోనే ఉంటూ పరధ్యానంగా "బై డియర్" అని చేయి ఊపాను. ఎందుకో? ఆవిడకి అంత తొందర! అర్థరాత్రి అవవస్తోంది. అప్పటికే చాలా ఆలస్యమైపోయింది. తనవారు ప్లాట్‌ఫారం మీద కాచుకుని చూస్తూ ఉంటారనే కాబోలు ఆ తొందర.

ఎటెండెంట్ సహాయంతో నా రెండు పెట్టెలతో మరో నిముషంలో నేనూ దిగాను. ప్లాట్‌ఫారం మీద ముంతాజ్ జాడలేదు. ఉన్న పది, ఇరవై మందిలో అంత వేగంగా ఎలా మాయమైపోయిందబ్బా! పోనీలే! నాలా భయ్యా ఏడీ అని గాలించే పని లేకుండా వచ్చి వుంటారు తన వాళ్లు.

కూలి వాడి తొందర అంతా ఇంతా కాదు. "నీకోసం ఆగినందుకు తగినంత ముట్టచెప్తా తండ్రీ!" అని వాడిని సముదాయించి బండి వెళ్లిపోయిన పదినిముషాల దాకా అక్కడే అలాగే ఆ ప్లాట్‌ఫారం మీద భయ్యా కోసం ఎదురు చూశాను. ఏ అవాంతరం వచ్చిందబ్బా బంగళా నెంబరు సరిగ్గా రాసుకున్నానో లేదో! ఈ అర్థరాత్రి వెతుక్కుంటూ హైరానమయ్యేకంటే స్టేషన్లోనే రిటైరింగ్ రూమ్ ఉంటే అందులో ఆ రాత్రికి ఉండిపోదలచి "పద స్టేషన్ మాస్టారి దగ్గరకు" అని చెప్పి వాడి వెంటన అడుగులు వేశాను.

ఏసీ రూమ్ బాగానే వుంది. దుమ్ము ధూళీ లెక్కచేయకపోతే. ఓ రాత్రికి, అందునా కొన్ని గంటలకే కదా అని సరిపుచ్చుకుని పక్కమీద వాలాను.

భయ్యా తల్లి మీరట్ దగ్గర ఉంది. ఒక్కర్తే. ఆమెకేమైనా అయో, బాగోలేకనో, హఠాత్తుగా వెళ్ళాల్సి వచ్చిందేమో. కుర్రాడు ప్రతాప్ అంత రాత్రి ఒక్కడూ వస్తే, బండి లేటయినా గీటయినా తోవలో టాక్సీ పాడయి గందరగోళమైనా, చికాకని భాబీ వద్దని ఉంచేసిందేమో. దేశదేశాలు తిరిగిన నేనే ఈ నిశరాత్రికెందుకూ అని ఉండిపోతే చిన్నవాడినెలా పంపిస్తుందనుకోగలను? అనవసరంగా కంగారుపడి నిద్ర పాడుచేసుకోకు. పెదళకడే లేచి వెళ్తే తీరిపోయే అని నన్ను నేను కుదుట పరుచుగున్నాక నిద్ర పట్టింది.

పొద్దున్న ఆరింటికే లేచి ఏడింటికి అవశిష్టాలన్నీ కానిచ్చి సింద్రీకి టాక్సీ

## వెనకబడ్డ తరుణ్

తరుణ్ ఈ మధ్య వెనకబడ్డాడు. అతనితో సినీ ఫీల్డ్‌కు వచ్చిన ఉదయ్‌కిరణ్, జూనియర్ ఎన్టీఆర్, తరుణ్, ఈ ముగ్గురిలో ఎన్టీఆర్ టాప్ పొజిషన్‌లో ఉన్నాడు. కానీ ఏడాది క్రితం ఉదయ్, ఎన్టీఆర్‌ల కన్నా తరుణ్ పై స్థానంలో ఉన్నాడు. తరుణ్ వెనకబడటానికి ఒక కారణం కథల సెలక్షన్ అయితే మరో కారణం లెయిడ్ బ్యాక్ పాలసీ. 'కష్టపడి పైకి ఎదుగుదామన్న ఆలోచన తరుణ్‌కు లేదు.' ప్రతి క్షణాన్ని ఎంజాయ్ చేసే గుణమే తరుణ్‌లో అధికం. తరుణ్ కెరీర్‌ను దెబ్బ తియ్యడానికి ఇదే ముఖ్యకారణం అని టాలీవుడ్‌లో అందరూ భావిస్తున్న విషయం.



పురమాయించుకున్నాను. ఎక్కడా రద్దీ లేదు. ఇచ్చిన అడ్రసు తీసుకుని సులువుగా మరో గంట లోపునే తిన్నగా భయ్యా బంగాళా గేటు దగ్గర ఆపాడు. గేటు పిట్టగోడ మీద సురేష్ అగర్వాల్ అని బోర్డు ఉంది.

నా వెనకాలే సామాను తెచ్చి వీధి తలుపు దగ్గర అవి పెట్టి, నేనిచ్చింది సంతోషంగా పుచ్చుకుని టాక్సీవాడు సలాము కొట్టి వెళ్లిపోయాడు.

బెల్లు కొట్టగానే ఎదురుగా అచ్చు చిన్ననాటి భయ్యావే పోతే పలచగా భాబీ కళ్లతో, నూనూగు మీసాలతో అప్పటి భయ్యాకంటే చాలా అందంగా వున్నాడు. తలుపు తీసిన కుర్రాడు.

"ప్రతాప్!" అని చేతులు చాచాను. "అంకుల్ వెంకట్" అని గట్టిగా కౌగిలించుకుని వెక్కి వెక్కి ఏడుస్తూ, ఎంతకీ రాగం మానడు.కౌగిలీ విదలడు. "ఏమయింది బాబూ? ఊరుకో. ఊరుకో" అని బుజ్జగించచూశాను.

"బాబా..."అంటూ మరి మాటలాడ లేక తిరిగి రాగం పెంచాడు.

గది లోపల నుంచి సన్నగా "ముందు లోనికి రానీ బాబూ"అని భాభీ గొంతుక వినపడింది మామూలుగా. వెంకట్‌భయ్యా అని పతితో పాటు వచ్చి మురిసిపోయే భాబీ అలా ఉండిపోయిందనగానే ప్రతాప్‌ని విడిపించుకుని భాబీ అని యెలుగెత్తి ఆ గదిలోకి పరిగెత్తాను. మూలన కూర్చుని తల వంచుకుని ఉన్న ఆవిడని చూసి అక్కడికక్కడే నేల కూలిపోయాను. భయ్యా భయ్యా అని వలవల ఏడ్చాను.

నాన్న పోయినప్పుడు ఇంటి పెద్దగా నే "ఊరుకో అమ్మా ఊరుకో" అని అమ్మని ఊరడిస్తూ, గంభీరంగా ఉన్నాను. అమ్మ పోయినప్పుడు దూరంగా అక్కడ జర్మనీలో ఉన్నాను. నాలో నేనే ఏడ్చి నా విచారమెవ్వరికీ చూపెట్టుకోలేదు. సూజన్ పోయినప్పుడు "సుఖపడింది. ఎన్నాళ్ళు బాధపడిందో" అనే గాని దుఃఖం రాలేదు. పిల్లలు వెళ్ళిపోయి నేనొకాకిగా ఉన్నదాకా.

భాబీని అలా చూడగానే తెరలుతెరలుగా వచ్చింది. దుఃఖం కన్నీరు ప్రవాహమయింది.

పెట్టెలు లోపల పెట్టి, గది గుమ్మం దగ్గరే నిలుచున్నాడు ప్రతాప్. కొంచెం తమాయించుకుని "ఏమయింది?" అని అడిగాను.

"చంపేసింది అక్కయ్యా. అందుకు తగిన శాస్తి అనుభవించింది" అన్నాడు ఆవేశంగా.

"తప్పు నాయనా. నీకేం తెలీదు. కుర్రాడివి. అక్కయ్యని అలా అనకూడదు. వెళ్లి అంకుల్‌కి చాయ్ తీసుకురా బాబూ" అని అక్కడి నుంచి వాడిని పంపించివేసింది.

"వెంకట్ భయ్యా! పాపిష్టి దాన్ని..నేనే పొట్టన పెట్టుకున్నా. ఇద్దరినీ అంతగా ప్రేమించి చేసుకుంటానంటోంది, దాని మాటే కానిద్దాం మనకెంత యిష్టం లేకపోయినా అన్నారు. అలా అయితే గంగలో దూకేస్తానన్నా. నా నోరు మండా. నా మాట కాదనలేక ఆయన కూడా వల్లకాదనేస్తే, తన మాట చెల్లించుకునేందుకు లేచి వెళ్లిపోయింది నాతల్లి. మీరు మా యిద్దరినీ రావచ్చునంటేనే మళ్లీ ఈ యింట కాలు పెడతా. ఆ మాట కోసమే ఎదురు చూస్తూ ఉంటా అని కాగితం వదిలేసి వెళ్లిపోయింది మా యింటి లక్ష్మి"అని మరి మాట్లాడలేక కన్నీటి ధారతోనే భాబీ కూర్చుంది.

ప్రతాప్ తెచ్చిన చాయ్ తాగుతూ "ఎంత పనైపోయింది భాబీ. నాకు నెల కింద రాసిన ఉత్తరంలోకుటుంబంలో యింత జరుగుతున్నా ఒక్క మాటైనా రాయనేలేదు. భయ్యా రాస్తే ఏమోదేముడు నాకేదో దారి చూపించి, మనలనందరినీ రక్షించేవాడేమో" అని గోలపెట్టి ఏడ్చాను.

కాస్తి తమాయించుకుని భాబీ 'వెంకట్‌భయ్యా అంతా ఓ నెల లోపలే అయిపోయింది. ఈ వారం ఆయన వల్ల కాదన్నారు. ఆ వచ్చే వారం పిల్ల కాగితం వదిలివెళ్ళిపోయింది. సాయంత్రం ఆఫీసు నుంచి వచ్చాక ఆయనే చూశారు. ఆ ఉత్తరం. ఆ మరుక్షణమే కింద పడిపోయారు. డాక్టరుని పిలిపించేవరకూ కూడా ఆగలేదు ఆ ప్రాణం" అని అన్నది. నిశ్చేష్టుడనై అలా ఉండిపోయాను. నాకేమీ అవలేదు కదా అని ప్రతాప్ "అంకుల్ అంకుల్"అని.అరచి దగ్గరకు వచ్చాడు.

నేనే తేరుకుని 'ఏమీ లేదు బాబూ . నాకేమీ అవలేదు. ఈ మొండిఘటం భాయి దగ్గరకి వెళ్ళడానికి ఇంకా ఎన్ని దెబ్బలు తినాలో? బేబీకేమయింది? ఎక్కడుందో తెలుసునా మనకి? అని ఆ ప్రశ్న ఎవరికి అని నేరుగా కాకుండా గోడకేసి చూస్తూ అడిగాను.

భాబీ బోరుమంది. ప్రతాప్ నే తాగిన టీ కప్పు తీసుకుని కోపంగా వెళ్ళిపోయాడు. భాబీయే. "తండ్రి పిలుపు కోసం తహతహలాడిపోతున్న నా తల్లికి తండ్రి పిలుపు మరి రాదని తెలిసింది. పిచ్చెక్కినట్లయి తానేం చేస్తోందో తనకే తెలియని స్థితిలో బాబా అంటూ ఆ ధన్‌బాద్ స్టేషను దగ్గరే రైలు కింద..."అని మరి మాట్లాడలేకపోయింది. ఎంతసేపలా బేబీ బేబీ అంటూ మేమిద్దరమూ అలా కూర్చున్నామో తెలియదు.

ప్రతాప్ మెకానికల్ ఇంజనీరింగ్ ఫైనల్ సంవత్సరంలో ఉన్నాడని విన్నాక జర్మనీలో ట్రైనింగ్ అవకాశాలు చూసి నా దగ్గరకు తీసుకుపోదలచాను. భాబీ కూడా దానికి అంగీకరించింది. దరిమిలా భాబీ కూడా జర్మనీ వచ్చేస్తే బాగుంటుంది అని ఆలోచించాను కాని ఆ ప్రసక్తికి యింకా టైమున్నదని ఆ ఊసు ఎత్తలేదు.

ఇంక అక్కడ ఎన్నాళ్ళున్నా నే చేయగలిగిందేమీ లేదని, రెండు రోజులు భాబీతో భయ్యా, బేబీ కబుర్లు చెప్పుకుని నాకు శక్యమైనంత వరకూ ఊరడింప చూశాను. ఆ దుః ఖం , ఆ ఆవేదనా, జీవితాంతం తోడు ఉండేవే! పోతే కాలంతో ఒచ్చు చల్లార్చి మధుర స్మృతులదే పై చేయి అవుతుందనే ఆశించాలి.

టాక్సీ వచ్చిందని శలవు తీసుకుంటూ. మనసులో ఎంత దగ్గరగా వున్నా, ఫోటో ఒకటి ఉంటే చూసి ఆనందిస్తూ ఉండవచ్చు. భాయి, బేబీలతో ఇటీవల ఆ కుటుంబం తీయించుకున్న ఫోటో ఒకటి ఉంటే తీసుకువెళ్తానని భాబీని అడిగాను.

భాబీ తెచ్చినది చూసి తెల్లబోయాను. శ్వాస తప్పింది. ప్రతాప్ పక్కనే ఉండి నే పడిపోకుండా పట్టుకున్నాడు. కూర్చోబెట్టి నీరు జల్లితే తెలివి వచ్చింది. భాబీ వేడి చాయ్ తీసుకొచ్చింది.

భాబీ తెచ్చి యిచ్చిన ఫోటోలో చూసింది బేబీ, నీనా, ముంతాజ్ అని ఏ పేరుతో పిలిచినా సరిపోతుంది.

☸

# ముద్దులు

రెప్పబిగి కౌగిలికి
రేయంచు వలదించ
విలుబొమల దిగువలో
కనుల కాటుక ముద్దు
ఎడద మౌనపు మాట
పటి చిటి తరగలా
పెదవి గట్టును దాటి
రానీయ దొంక ముద్దు
సెలల తరగల మెరుపు
చెరువు తెలి విడిదిలో
పాదాల పారాణి
వరద గుడికే ముద్దు
ఆశ అలజడిలోన
అల ఎగసి పడితే
బాసయాసల కొసను
బాగిలించిన ముద్దు
జాగరపు గాగరకు
సిగ్గు మడతలు సడలి
చెమట మోసిన మోట
చిల్యుటద్దపు ముద్దు

\- సాంధ్యశ్రీ